ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా

సోమవారం 02 నవంబర్ 2026

పేజీలు : 8

ఐనాపూర్, చేగుంటలో లేగదూడలకు నులిపురుగుల మందుల పంపిణీ

కృష్ణ, నవంబర్ 1 (ప్రజా దర్బార్):



కృష్ణ మండలం ఐనాపూర్, చేగుంట గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు దూడల నులిపురుగుల నివారణ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఆరు నెలల లోపు వయసు ఉన్న లేగదూడలన్నింటికీ ఉచితంగా నులిపురుగుల నివారణ మందులు వేస్తామని చెప్పారు. రైతులందరూ తమ దగ్గరున్న లేగదూడలను రెడీగా ఉంచుకొని, డాక్టర్లు వచ్చినప్పుడు సహకరించాలని కోరారు.

ఓటు హక్కు పరిరక్షణ నినాదంతో ఢిల్లీకి మంత్రి వాకిటి శ్రీహరి

-'ఓట్ బచావో -- దేశ్ బచావో' కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి

ఆత్మకూర్, నవంబర్ 1 (ప్రజాదర్బార్):



ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా ఢిల్లీలో నిర్వహించిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తోపాటు ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానం వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఓటు హక్కు ప్రాధాన్యత, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమనే సందేశాన్ని చాటిచెప్పారు. ఓటు హక్కు ప్రజల గొంతుక అని, దాని పరిరక్షణకు ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందనే ఉద్దేశంతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన భాగస్వాములయ్యారు.

ఆసరా పింఛన్లను వెంటనే మంజూరు చేయాలి: సిపిఐ

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 1 (ప్రజా దర్బార్)



ప్రభుత్వం కొత్త ఆసరా పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ ఆఫీస్ లో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల మందికి పింఛన్లను ఇస్తామని వితంతువులు, ఒంటరి స్త్రీలు, వికలాంగులు, చేనేత, గీత, డయాలసిస్, ఎయిడ్స్, బోదకాలు వ్యాధిగ్రస్తుల నుంచి దరఖాస్తులను స్వీకరించారన్నారు. పానగల్ మండలంలో 742, వనపర్తి మండలంలో 749 దరఖాస్తులు రాగా జిల్లా తక్కిన 13 మండలాల్లో వందల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని విచారణ పూర్తి చేసి జిల్లా కలెక్టర్ కు పంపడం జరిగింది అన్నారు. మంజూరి కోసం దరఖాస్తుదారులు ఎదురుచూస్తున్నారు అన్నారు. జిల్లాలో ఇప్పటికే 11 మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా ఆ మండలంలోని పింఛన్ల దరఖాలు దారులకు వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీరంగాపూర్ ,చిన్నంబాయి, మదనాపూర్, రేవల్లి మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. ఈసారి వృద్ధాప్య పింఛన్లను ప్రభుత్వం తిరస్కరించిందన్నారు. వృద్ధులను ఆదుకునేందుకు కరువు పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సిపిఐ నేతలు కళావతమ్మ, పృథ్వి నాదం, శివ, ఉదయ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అమ్మపల్లెలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 01



(ప్రజాదర్బార్): పెద్దమందడి మండల పరిధిలోని అమ్మపల్లె గ్రామంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పలు కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పిడుగు వెంకటన్న కుటుంబాన్ని, చిన్నమ్మ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న శెట్టి రామస్వామి నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ, ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కష్టసుఖాల్లో ప్రజలకు అండగా నిలవడమే నిజమైన నాయకత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్, మండల నాయకులు వి.అంజి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామేశ్వర్ రెడ్డి, బందెన్న, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

హరీష్ రావు సభకు అంత సిద్ధం

-సర్పంచ్ ఎం రాజమహేందర్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 01



(ప్రజాదర్బార్): పెద్దమందడి మండల పరిధిలోని అల్వాల గ్రామానికి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే హరీష్ రావు బహిరంగ సభకు అల్వాల ముస్తాబయింది. ప్రజా పాలనలో ప్రజల కష్టాలను తెలుసుకోవడానికి ప్రతిపక్ష పాలకులు పర్య టనలో భాగంగా అల్వాల గ్రామంలో వ్యవసాయ పంట పొలాలను, కరెంటు పరిస్థితి, అధ్యయనం చేసేటందుకు అంతా సిద్ధం చేశారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక సర్పంచ్ ఎం రాజ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ స్థలాన్ని స్టేజ్ ని ఏర్పాటు చేయుట జరిగింది. మండల పార్టీ ప్రెసిడెంట్ వేణు యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దమందడి మండలం తో పాటు ఖిల్లా ఘణపురం కు సంబంధించిన రైతులు ఆయా గ్రామాల నుండి స్వచ్ఛందంగా తరలింపునకు సిద్ధం చేశారు. బారాస నాయకులు ప్రతి గ్రామంలో నుండి రైతు సోదరులను సభకు వచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అల్వాల గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎం వెంకట్ రెడ్డి, వ్యవసాయ పర్యటనకు ప్రణాళికలు సిద్ధం చేశారు. చాలా రోజుల తర్వాత పార్టీలో ప్రథమ శ్రేణి నాయకులు గ్రామాన్ని సందర్శించడం పట్ల ఆ గ్రామ నాయకులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

హోమియో డాక్టర్ పట్టా పొందిన అక్షయ

కొత్తకోటఅక్టోబర్01(ప్రజాదర్బార్)



కొత్తకోట పట్టణానికి చెందిన వేముల కవిత సుధాకర్ రెడ్డి ల కూతురు వేముల అక్షయ హోమియో వైద్య విద్య ను పూర్తి చేసి ఆదివారం డాక్టర్ పట్టా పొందారు. కర్ణాటక రాష్ట్రం లోని ధార్వాడ్ పట్టణంలో ఉన్న రాజీవ్ గాంధీ యూనివర్సిటీ హెల్త్ సైన్స్ ఆధ్వర్యంలో ఉన్న బి.డి.జెట్టి హోమియో వైద్య కళాశాలలో బిఎచ్ఎంఎస్ పూర్తి చేశారు. ఐదున్నర సంవత్సరాల పాటు హోమియో తో పాటు ఇంటర్నషిప్ కూడా అక్కడే పూర్తి చేశారు. అక్కడే పట్టభద్రుల ప్రదానోత్సవంలో పాల్గొని అక్షయ పట్టా పొందారు. పట్టా ప్రదానోత్సవ కార్యక్రమానికి తల్లి దండ్రుల తోపాటు స్నేహితులు హాజరయ్యారు.

బీచుపల్లి ఆలయాన్ని సందర్శించిన జాయింట్ డైరెక్టర్

ఎర్రవలి నవంబర్ 01 (ప్రజా దర్బార్):



ఇటిక్యాల మండలం బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని ఆదివారం తెలంగాణ గ్రామ పంచాయతీ శాఖ జాయింట్ డైరెక్టర్ పద్మజారాణి సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ అర్చకులు సందీప్ ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు.

నూతన శ్రీ పద్మ పెయింటింగ్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



గద్వాల, నవంబర్ 01 (ప్రజా దర్బార్):

గద్వాల జిల్లా కేంద్రం లోని రాఘవేంద్ర కాలనీ నందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ పద్మ పెయింటింగ్ షాప్ ను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారం భించారు.ఈ సందర్భంగా షాప్ యజమాని ఎమ్మెల్యే కి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ రాజారెడ్డి, మాజీ జెడ్పీ టీసీ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ రాజు, యువ నాయకులు ఉమర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన...ఎమ్మెల్యే విజయుడు



అయిజ, నవంబర్ 01 (ప్రజా దర్బార్):

రాజోలి మండలం పెద్ద తాండ్రపాడు గ్రామానికి చెందిన జె. శారద, శ్రీ జె. కుమార్ ఆహ్వా నం మేరకు నేడు అయిజ పట్టణ కేంద్రంలోని శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ నందు జరిగిన జె. దివ్య వెడ్స్ ఎం. శివ సాయి ప్రసాద్ వివాహ వేడుకల్లో ఆలంపూర్ నియోజక వర్గ శాసనసభ్యులు శ్రీ విజయు డు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులకు తలంబ్రా లు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం గారి నాయకత్వంలో నెరవేరింది



-మల్దకల్ మండలంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే.

మల్దకల్, నవంబర్ 01 (ప్రజా దర్బార్):

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పరిధిలోని మేకల సొంపల్లి, పావనం పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుల నూతన గృహప్రవేశ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. మేకల సొంపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు రాఘవేంద్ర, ఆంజనేయులుమరియు పావనం పల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారు రంగముని ల నూతన గృహాలకు ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదా రులకు ఎమ్మెల్యే గారు కానుకను అందజేశారు. ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.అదేవిధంగా దాసరఎల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ భరత్ రెడ్డి తమ్ముడి నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే గారు హాజరై ఇంటి యజమానికి హార్దిక శుభాకాంక్ష లు తెలిపి కానుక అందజేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ...

నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మాణం పూర్తి చేసుకుని గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి విడతల వారీగా వారి ఖాతాల్లో 5 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని, దానికి తోడు లబ్ధిదారులు మరికొంత డబ్బులు జోడించి అన్ని వసతులతో ఇళ్లను నిర్మించుకున్నారని తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో



మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, దాదాపు 2000 పైగా ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, త్వరగా పనులు పూర్తి చేసుకుని గృహప్రవేశాలు చేయాలని సూచించారు.ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పేదింటి ప్రజల సొంతిం టి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డితో సాధ్యమైందని పేర్కొన్నా రు.ప్రజలు ఎవరూ ఆందోళన, అపోహలు పడాల్సిన అవసరం లేదని, ఇల్లు కట్టుకుంటే డబ్బులు రావని అపోహలు వద్దని, ఇల్లు రాని వారు కూడా అపోహ పడవద్దని, రెండో విడతలో త్వరలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణా నికి సహకరించిన సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారికి, గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో, ఎమ్మె ల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో నెరవేరిందని, తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ జయరాములు, సింగల్ విండో వైస్ చైర్మన్ విష్ణు, మాజీ సర్పంచ్ భరత్ రెడ్డి, నాయకులు అజయ్ రమేష్ రెడ్డి, వెంకటన్న, జయరాములు, జీవన్ రెడ్డి, శివ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పబ్లిక్ టాయిలెట్

- పట్టించుకోని పంచాయతీ అధికారులు

రాజోలి , నవంబర్ 1 (ప్రజా దర్బార్):

రాజోలి గ్రామంలో బస్టాండ్ దగ్గరలో నిర్మించిన పబ్లిక్ మరుగు దొడ్లు శిథిలా వస్థకు చేరుకున్నాయి. నిర్వహణ లేక, పిచ్చి మొక్కలు పెరిగి, పూర్తిగా వాడకానికి పనికిరా కుండా పోయాయి.లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఈ మరుగుదొడ్లు ఇప్పుడు నిరుపయోగంగా మారాయి. తలుపులు విరిగి పోయి, చుట్టూ చెత్త, పిచ్చి మొక్కలతో నిండిపోయి దుర్గంధంగా మారాయి. ఫలకం కూడా కిందపడి పగిలిపోయి ఉంది .స్వచ్ఛ భారత్ లక్ష్యం నీరుగారు తోందని, ప్రభుత్వ నిధులు వృధా అవుతున్నా యని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వారాంతపు సంత రోజు మహిళలకు అవసరమయ్యే సౌచాలయం అసౌకర్యంగా ఉండటం వల్ల చాలా



ఇబ్బందులు పడుతున్నట్లు మహిళలు నుండి ఆరోపణలుఉన్నాయి. వెంటనే సంబంధిత పంచాయతీ కార్యదర్శి, అధికారులు స్పందించి మరుగుదొడ్లను మరమ్మతులు చేసి, నీటి సౌకర్యం కల్పించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలని కోరుతున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన

-మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు.



అయిజ, నవంబర్ 01 (ప్రజా దర్బార్) :

అయిజ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన టీచర్ శివ సాయి ప్రసాద్ వెడ్స్ జె. దివ్య లి ల వివాహ వేడుకకు మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి హార్దికశుభాకాంక్షలు తెలిపారు .ఆయన వెంట బోయలగూడెం నాగరాజు, మోన్నయ్య, శ్రీనివాసులు, అమరేష్, తిమ్మప్ప గౌడ్, రామ్మోహన్ యాదవ్, బి.కె. వెంకటేష్, మాలిక్, జయరాముడు, శ్రీనివాసులు, వీరేష్ మరియు నాయకులు తదితరులు ఉన్నారు.

ఓటు బచావో -- దేశ్ బచావో ఉద్యమంలో గద్వాల కాంగ్రెస్ శ్రేణుల భాగస్వామ్యం

-గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ సరితమ్మ ఆధ్వర్యంలో ఢిల్లీకి తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు



గద్వాల, నవంబర్ 01 (ప్రజా దర్బార్):

ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలనే లక్ష్యంతో ఢిల్లీలో నిర్వహించిన ఓటు బచావో -- దేశ్ బచావో' ఉద్యమంలో గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి. గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల సహకార సమాఖ్య చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య (సరితమ్మ) ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి చేరుకుని రాహుల్ గాంధీ చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి సంఘీభావం ప్రక టించారు.ఈ సందర్భంగా ఓటు హక్కు పరిరక్షణ, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం, రాజ్యాంగ విలువల సంరక్షణకు తమ మద్దతు తెలిపారు. కార్యక్ర మంలో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మ ల్లు రవి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతు రావు లను తెలంగాణ భవ న్‌లో సరితమ్మతో పాటు టీపీసీసీ ఓబీసీ సెల్ వనపర్తి జిల్లా పరిశీలకుడు డీఆర్ శ్రీధర్మర్యాదపూర్వకంగా కలిశారు.

శ్రీ పరశురామ స్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

-భక్తి భావంతో పనులకు శ్రీకారం చుట్టిన వై. శ్రీనివాస్ రెడ్డి

మల్దకల్, నవంబర్ 01 (ప్రజా దర్బార్):

మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో శ్రీ పరశు రామ స్వామి దేవాలయ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వై. శ్రీనివాస్ రెడ్డిలి గ్రామ పెద్దల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేసి ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వై. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో దేవాలయ నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషక రమైన విషయమని, దేవాల యాలు ఆధ్యాత్మికతకు, భక్తి భావానికి ప్రతీకలని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరి సహకారంతో ఆలయ నిర్మాణాన్ని విజయవం తంగా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షి చారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు వచ్చి దేవాలయ



అభివృద్ధికి సహక రించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపస ర్పంచ్ చేపల కండ్ల కర్రెన్న, గ్రామ పెద్దలు డి. సత్యారెడ్డి, రాగిమాన్ తిమ్మారెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, కొంకల గోకరన్న, మెకాని గోవిందు, మాజీ సర్పంచ్ తిమ్మప్ప, బి. గోవిందు, సుభాన్, పోస్ట్ వెంకటేష్, పాలకేంద్రం గోపాలకృష్ణ, నర్సం గౌడు, కురువ రాముడు, కుక్కల లక్ష్మన్న, తెలుగు గోవిందు, సీతారాం గౌడ్, వడ్డే గోపాల్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తూకాల్లో గోల్‌మాల్ చేస్తే కేసులు నమోదు చేస్తాం

-గద్వాలలో అధికారుల మెరుపు తనిఖీలు.

-తక్కువ తూకం బియ్యం విక్రయిస్తున్న 3 దుకాణాలపై కేసులు.

గద్వాల, నవంబర్ 01 (ప్రజా దర్బార్):

నిత్యావసర సరుకుల కొలతల్లో చేతివాటం ప్రదర్శిస్తూ వినియోగదారులను నిలువునా దోపిడీ చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి అశోక్‌రావు హెచ్చరించారు.జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పలు బియ్యం వ్యాపార సముదా యాలపై శనివారం అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహిం చారు.25 కిలోల బియ్యం సంచి కొంటే అందులో కిలో మేర తక్కు వగా వస్తోందంటూ వినియోగదా రుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు స్పందించారు. దుకా ణాల్లోని ప్యాకెట్లను స్వయంగా తూకం వేసి పరిశీలించగా తేడా లు బయటపడ్డాయి. దీంతో నిబంధనలకు



విరుద్ధంగా తక్కువ తూకంతో విక్ర యాలు సాగిస్తున్న మూడు దుకా ణాల యజమానులపై కేసులు నమో దు చేశారు.ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ.. ప్రభు త్వం నిర్దేశించిన ధరల కంటే ఎక్కువ వసూలు చేసినా, తూకాల్లో తేడాలు చూపినా సహించే ప్రసక్తే లేదన్నారు. బియ్యం, నూనె తది తర వస్తువుల వ్యాపారాల్లో పారదర్శకత ఉండాలని, ఇకపై తనిఖీలు నిరంతరం కొనసా గుతాయని స్పష్టం చేశారు. ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే వినియోగదారులు వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

నూతన శ్రీ పద్మ పెయింటింగ్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మె

గద్వాల, నవంబర్ 01 (ప్రజా దర్బార్):

గద్వాల జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీ నందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ పద్మ పెయింటింగ్ షాప్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా షాప్ యజమాని ఎమ్మెల్యే కి శాలువా కప్పి ఘనంగా సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ రాజారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ రాజు, యువ నాయకు లు



ఉమర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై కాంగ్రెస్ నేత సుదర్శన్ రెడ్డి ఫైర్

- ఐదేళ్లు మంత్రిగా ఉండి కాలువలో తట్టెడు మట్టి తీయలేదు

పెద్దమందడి నవంబర్ 01(ప్రజాదర్బార్):

పెద్దమందడి మండల పరిధిలోని అల్వాల గ్రామంలో రైతుల సమస్యలను అడ్డుపెట్టుకొని రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే సహించేది లేదని అల్వాల్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు జి.సుదర్శన్ రెడ్డి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు.బుద్ధారం బ్రాంచ్ కెనాల్ పనులు చేసింది మేఘారెడ్డి అని, రాజకీయ మైలేజ్ పొందింది నిరంజన్ రెడ్డి అని ఆరోపించారు. మేఘారెడ్డి ఎంపీపీగా ఉన్న సమయంలో కాంట్రాక్టర్ గా కేవలం 40 రోజుల్లోనే బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేయించారని, స్వయంగా నిరంజన్ రెడ్డే పలు సభల్లో ప్రశంసించారని గుర్తు చేశారు. అయితే ఆ పనుల బిల్లులు



ఇప్పటికీ చెల్లించలేదన్నారు.ఐదేళ్లు మం త్రిగా ఉండి కాలువల అభివృద్ధికి ఏం చేశారని ప్రశ్నించారు. సొంత డబ్బుతో కాలువలో తట్టెడు మట్టి అయినా తీయ లేదని, గొలుసుకట్టు కాలువలు బాగు చేసి ఉంటే నేడు రైతులకు ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కనిపించని రైతుల ప్రేమ ఇప్పుడు పుట్టుకొచ్చిందా అని ఎద్దేవా చేశారు.మేఘారెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక రైతులను అడ్డుపెట్టుకుంటున్నారని విమర్శించారు. రైతుల పై నిజంగా ప్రేమ ఉంటే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని హితవు పలికారు.

విదేశీ వస్తువులు వదిలి...స్వదేశీ వస్తువులు వినియోగించాలి





-హిందువుల సంఘటితం కోసం ఏర్పాటైనదే ఆర్ ఎస్ ఎస్
-దేశంలోని 2 లక్షల 50వేల గ్రామాల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖలు
-భూమిపై దేవతలు నివసించిన గొప్ప ప్రదేశం భారతదేశం
-జిల్లా కేంద్రంలో కొనసాగిన పథ సంచలన్
-విభాక్ ప్రచారక్ దేవేందర్ జీ

నారాయణపేట,నవంబర్ 1, (ప్రజా దర్బార్):

జిల్లా కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం పథ సంచలన్ నిర్వహించారు. నారాయణపేట, దామరగిద్ద,ఉట్కూరు ఖండల నుండి స్వయం సేవకులు పథ సంచలన్ లో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని పురవీధుల గుండా పథ సంచలన్ కొనసాగింది. మినీ స్టేడియం మైదానంలో జరిగిన సభలో విభాక్ ప్రచారక్ దేవేందర్ జీ (ముఖ్య వక్త) మాట్లాడారు. హిందువుల సంఘటితం కోసం ఆర్ ఎస్ ఎస్ ను డాక్టర్ జీ చిన్నతనంలో ప్రారంభించారన్నారు. వర్ణం, కులం పేరుతో విడిపోయిన భారతదేశం సంఘటితం కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కృషి చేస్తుందన్నారు. అనేక సంవత్సరాలు విదేశీయుల చేతిలో మన దేశం పాలించబడిందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందించాలన్నారు. దేశంపై జరుగుతున్న విదేశీ కుట్రలను భారత దేశం సమర్థవంతంగా ఎదుర్కొంటు ందన్నారు. ఎంతో మంది మహానుభావులు దేశంలోనీ సాధారణ ప్రజల్లో సనాతన ధర్మం పట్ల నిష్టను కల్పించి దేశానికి స్వాతంత్రం వచ్చేలా పోరాడారన్నారు. దేశంలోని 2 లక్షల 50వేల గ్రామాల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖలు ఉన్నాయ న్నారు. ప్రపంచంలో సనాతన ధర్మమున్న దేశం భారత దేశం తప్ప మరొకటి లేదన్నారు. చిన్న వయసులోనే దేశభక్తి కలిగిన డాక్టర్ జి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. వందేమాతరం పాడొద్దని బ్రిటిష్ ప్రభుత్వం సర్కులర్ జారీ చేస్తే భారతీయుల మనోభావాలకు అనుగుణంగా స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు త్యాగమూర్తులు ఆత్మబలిదానం చేసి పోరాడి దేశానికి స్వాతంత్రాన్ని అందించారన్నారు. సంఘ విద్రోహశక్తుల పట్ల వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుటుంబ విలువలు కలిగిన గొప్ప దేశం భారతదేశమన్నారు. భారతదేశం ప్రపంచ దేశాలకు విశ్వ గురువు కావాలన్నదే లక్ష్యమన్నారు. పథ సంచలనలో భాగంగా స్వయం సేవకులకు అడుగడుగునా ప్రజలు పూలతో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నారాయణపేట సంఘచాలక్ డాక్టర్. మదన్మోహన్ రెడ్డి, ఊట్కూరు సంఘచాలక్ నీలి రాంరెడ్డి తో పాటు స్వయం సేవకులు పాల్గొన్నారు.

హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన మాగనూర్ మండల బీఆర్ఎస్ నాయకులు



మాగనూర్,నవంబర్ 1, (ప్రజా దర్బార్):

తెలంగాణ ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ దేవరి మల్లప్ప ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ మండల తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును సిద్దిపేటలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.హరీష్ రావుకు పుష్పగుచ్ఛం అందజేశారు.హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. పార్టీ కార్యకర్తలు తమ తమ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలకు వివరించి, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాగనూర్ మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ శంకుస్థాపన







(నవంబర్ 1, ప్రజా దర్బార్)

మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మండల పార్టీ నూతన కార్యాలయం ఆదివారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గండ్ర వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ... కార్యకర్తలే బీఆర్ఎస్‌కు అసలైన బలమని కొనియాడారు. కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చర్చించేందుకు ఈ కార్యాలయం ఒక కేంద్ర బిందువుగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా పక్షాన పోరాటాలు ఉధృతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే ?గండ్ర వెంకటరమణరెడ్డి మీడియా, పత్రిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఆచరణ సాధ్యంకాని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు అమలు చేయకుండా సాకులు చెబుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. రైతులు, యువత, మహిళలు ప్రభుత్వ వైఖరితో విసిగిపోయారని, ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

భారీగా బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ యూత్ లీడర్లు,

కార్యకర్తలు

ఈ కార్యక్రమం సందర్భంగా మొగుళ్ళపల్లి టౌన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్లు, ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ విధానాలకు నిరసనగా ఆ పార్టీని వీడి భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, తగిన గుర్తింపు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇంచార్జ్ రామస్వామి నాయక్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్గురి తిరుపతి రావు, మాజీ జడ్పీటీసీ జోరుక సదయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడారి రమేష్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు పలువురు జిల్లా, మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

ముగ్గురు బాధితులకు పోయిన సెల్‌ఫోన్లు అందజేసిన ఎస్ఐ మహేందర్ రెడ్డి

మాగనూరు,నవంబర్ 1, (ప్రజా దర్బార్):



కొద్ది రోజుల క్రితం సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న ముగ్గురు బాధితులకు మాగనూరు పోలీసులు శుభవార్త అందించారు. సాంకేతిక పరిజ్ఞానం, CEIR పోర్టల్ సహాయంతో పోగొట్టుకున్న మూడు సెల్‌ఫోన్లను పోలీసులు రికవరీ చేసి బాధితులకు అందజేశారు.మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గుడిగుడి అనిల్ కుమార్ తదితరులు తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నట్లు మాగనూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు సెల్‌ఫోన్ల IMEI నంబర్ల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వాటిని ట్రేస్ చేసి స్వాధీనం చేసుకున్నారు.రికవరీ చేసిన మూడు సెల్‌ఫోన్లను ఎస్ఐ మహేందర్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఎస్ఐ మాట్లా డుతూ సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వెంటనే బాధితులు ఆలస్యం చేయకుండా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే CEIR పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయడం ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి రికవరీ చేసేందుకు అవకాశం ఉంటుం దని తెలిపారు. ప్రజలు సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించి, జజు×= సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ మహేందర్ రెడ్డి సూచించారు. తమ పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సకాలంలో రికవరీ చేసి అందజేసిన మాగనూరు పోలీసులకు ముగ్గురు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుసిబ్బందిని అభినందించారు.

ఒక్క సీసీ కెమెరా.. 100 మంది పోలీసులతో సమానం!

-మద్దూరులో పోలీసుల మెరుపు తనిఖీలు.. 144 ఇళ్ల సోదా.. 79 వాహనాలు సీజ్

-అమర్‌గడ్డలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్.. 15.66 లీటర్ల మద్యం స్వాధీనం


మద్దూర్:నవంబర్ 01,(ప్రజా దర్బార్)



నేరాల నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా మద్దూరు పట్టణంలోని అమర్‌గడ్డ కాలనీలో ఆదివారం తెల్లవారుజామున పోలీసులు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు కోస్గి సీఐ సైదులు ఆధ్వర్యంలో ఉదయం 5.30 నుంచి 8.30 గంటల వరకు 65 మంది పోలీసు అధికారులు, సిబ్బంది తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా కాలనీలోని 144 ఇళ్లను తనిఖీ చేయడంతో పాటు సరైన ధ్రువపత్రాలు లేని 79 వాహనాలను సీజ్ చేశారు.వీటిలో 74 ద్విచక్ర వాహనాలు, నాలుగు త్రిచక్ర వాహనాలు,ఒక కారు ఉన్నాయి.అదేవిధంగా 15.66 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై కేసుల నమోదు ప్రక్రియ చేపట్టారు.మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు.అనంతరం కాలనీవాసులకు పోలీసులు రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో ముఖ్య కూడళ్లు, రహదారులు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ సైదులు సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేరాల గుర్తింపు,నేరస్తుల ఆచూకీ తెలుసుకోవడంలో అవి కీలకంగా ఉపయోగపడతాయని వివరించారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్‌కాల్స్, లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని హెచ్చరించారు.సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.యువత గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ కార్యకలాపాల నియంత్రణ కోసం ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని సీఐ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దూరు ఎస్సై విజయ్‌కుమార్, దామరగిద్ద ఎస్సై నరేష్, కోస్గి ఎస్సై-2, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైన బీజేపీ నాయకులు

మాగనూరు,నవంబర్ 1, (ప్రజా దర్బార్):



కొత్తపల్లి గ్రామంలో కరిమని శేఖర్ నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమానికి బీజేపీ నాయకులు హాజరై శేఖర్ కుటుంబ సభ్యులను అభినందించారు.బీజేపీ రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట్రాములు, జిల్లా కార్యదర్శి కనకరాజు, మక్తల్ రూరల్ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, కృష్ణ మండల అధ్యక్షులు నర్సప్ప, మాజీ మండల అధ్యక్షులు జి. శ్రీనివాసులు, ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శులు దండు రాఘవేంద్ర, కె.తిమ్మప్ప, మైనారిటీ మోర్చా జిల్లా నాయకులు జావిద్ తదితరులు పాల్గొన్నారు.నూతన గృహ యజమాని కరిమని శేఖర్‌కు బీజేపీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి, కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

మాగనూరు,నవంబర్ 1, (ప్రజా దర్బార్):



మాగనూరు పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, మత్స్య, యువజన శాఖల మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి 54వ జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మక్తల్ ముద్దుబిడ్డగా, ముదిరాజ్ ముద్దుబిడ్డగా, పేదలు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా మంత్రి వాకిటి శ్రీహరి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని కొనియాడారు.పరమేశ్వరుని ఆశీస్సులతో మంత్రి శ్రీహరికి సంపూర్ణ ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని, భవిష్యత్తులో మరింతగా ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.మక్తల్ ప్రాంత అభివృద్ధి, రైతులు, గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం మంత్రి వాకిటి శ్రీహరి చేస్తున్న కృషిని నాయకులు, గ్రామస్తులు ప్రశంసించారు. మంత్రి సాకారం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా వివిధ గ్రామాల్లోనూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్, మాగనూరు మండల అధ్యక్షుడు శివరాం రెడ్డి, బైరంపల్లి సర్పంచ్ ఉప్పరి హంపన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉజ్జలు కృష్ణయ్య, వాకిటి శ్రీను, నారాయణ, బైరంపల్లి గ్రామ అధ్యక్షుడు ఆనంద్ గాంధీ, శ్రీహరి వాబి, మాగనూరు మండల గ్రామ అధ్యక్షుడు దండు ఆనంద్‌తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి

-ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్

చిన్నంబావి నవంబరు 1 (ప్రజా దర్బార్)



మండల కేంద్రంలో ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలో పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ తెలిపారు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు ప్రజలు తమ సమస్యలు విజ్ఞప్తులకు సంబంధించి నేరుగా దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. చిన్నంబావి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో కోరారు.

పట్టభద్రులారా.. ఓటు నమోదుకు ఇదే చివరి అవకాశం!

-నవంబర్ 6లోగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి: రవికుమార్ యాదవ్



ఆత్మకూర్, అక్టోబర్ 31 (ప్రజాదర్బార్):

మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదును సకాలంలో పూర్తి చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎం. రవికుమార్ యాదవ్ సూచించారు. ఓటరు నమోదుకు నవంబర్ 6వ తేదీ చివరి గడువు కావడంతో అర్హులైన వారు నిర్లక్ష్యం చేయకుండా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి కీలకమైనదని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగస్వాములు కావాలంటే ముందుగా ఓటరుగా నమోదు కావాలని తెలిపారు, అవసరమైన ధ్రువపత్రాలతో గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఒక్క పట్టభద్రుడు కూడా ఓటు నమోదు అవకాశాన్ని కోల్పోకూడదని రవికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.

మనిగిల్లలో మార్నింగ్ వాక్ తో ప్రజల్లోకి సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 01



(ప్రజాదర్బార్): మనిగిల్ల గ్రామ సర్పంచ్ పదవి వచ్చాక కార్యాలయానికే పరిమితం కాకుండా ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నారంటూ మనిగిల్ల సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వార్డుల్లో మార్నింగ్ వాక్ లో భాగంగా సర్పంచ్ పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వీధుల్లో డ్రైనేజీ నీరు నిలిచిపోవడం, కొన్ని చోట్ల వీధి దీపాలు వెలగకపోవడం, కంప చెట్లు పెరిగి ఇబ్బందిగా మారడాన్ని గుర్తించారు.వెంటనే స్పందించిన సర్పంచ్, కొత్త వీధి దీపాలు అక్కడికక్కడే వేయించారు. దీంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. త్వరలోనే కొత్త డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని, అవసరం ఉన్నచోట కంప చెట్లు తొలగిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. డ్రైనేజీల పరిశుభ్రత కోసం బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ చేయిస్తామని, దోమల నివారణకు ఫాగింగ్ కొనసాగిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో జాజుల గణేష్, ముష్టి కురుమయ్య, మొగిలి, శ్రీకాంత్ రెడ్డి, వెంకటయ్య, బోయిని కృష్ణ, కావాలి శివ, యాదగిరి, గణేష్, కావాలి యాది, రమేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

అమరచింత నవంబర్ 1 ప్రజా దర్బార్)



అమరచింత మండలం తెలంగాణ టాడి టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ ఆదేశానుసారం. తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా అమరచింత మండలం, సింగంపేట గ్రామంలోని అడవి ఆంజనేయ స్వామి దేవాలయం నందు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆయురారోగ్యాలతో జీవించి, ప్రజలకు సేవ చేయాలని, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమరచింత పట్టణ అధ్యక్షులు టీ. రవికాంత్ , డిసిసి జిల్లా కార్యదర్శి రమేష్ ముదిరాజ్ , చైర్మన్ జింక సువర్ణ రవి యాదవ్ , వైస్ చైర్మన్ రాధ అరుణ్ కుమార్ , జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి , 6వ వార్డు కౌన్సిలర్ ఎరుకలి రాములు , కో ఆప్షన్ తోఫీక్, మణెమ్మ డేవిడ్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శ్యామ్ , విష్ణు యాదవ్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు హనుమంత్ నాయక్ , సింగంపేట గ్రామ అధ్యక్షులు నర్సింహులు గౌడ్ , బుచ్చిరెడ్డి , ఆనంద్ , వెంకటేష్ ,రఫీ , రాజేష్ గౌడ్ , శ్రీరామ్ నరేష్ యాదవ్ ,చిన్న ,అంజి , కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

డిపో మేనేజర్ తీరుపై సర్పంచుల ఆగ్రహం

-బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్

పెద్ద మందడి నవంబర్ 01(ప్రజాదర్బార్):



పెద్దమందడి మండల పరిధిలోని పలు గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఉన్నా ఒక్క ట్రిప్పు బస్సు కూడా నడపకపోవడంపై సర్పంచులు మండిపడుతున్నారు. వనపర్తి డిపో మేనేజర్ నిర్లక్ష్యం వల్లే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని ఆరోపిస్తున్నారు. పెద్ద మందడి మండల కేంద్రానికి విద్యార్థులు, ఉద్యోగులు, సామాన్య ప్రజలు రోజూ రాకపోకలు సాగించాల్సి ఉంది. గతంలో తిరిగిన బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని స్వయంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశించినా అమలుకు నోచుకోవడం లేదని సర్పంచులు వాపోయారు.కొత్తకోట నుండి అమ్మపల్లి, పెద్దమందడి మీదుగా ఉదయం, సాయంత్రం బస్సు నడపాలని ఆర్టీసీ అధికారులను ఎన్నిసార్లు కోరినా ఫలితం లేదని తెలిపారు. ప్రజా పాలనలో ప్రజలకు సౌకర్యం కల్పించని అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సాయ ంత్రం వేళ 20 మంది విద్యా ర్థులు పడుతున్న ఇబ్బందులు, తల్లిదండ్రుల ఆవేదన చూడలేకపోతు న్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. బస్సు సౌకర్యం లేక పెద్దమందడి జూని యర్ కళాశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు కొత్తకోట ప్రాంతంలోని ప్రైవేట్ పాఠశాలలకు వెళు ్తున్నారని తెలిపారు. ఈ సమస్యపై వనపర్తి డిపో మేనేజర్ ఇప్పటికైనా స్పందించి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని అమ్మపల్లి సర్పంచ్ జి. మాధవి, మద్దిగట్ల సర్పంచ్ మేకల రాములు యాదవ్, మోజెర్ల సర్పంచ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.

పట్టభద్రుల ఓటు నమోదు గడువు పొడిగించాలి

- పలుస శంకర్ గౌడ్ డిమాండ్

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 01



(ప్రజాదర్బార్): పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని మరో 10 రోజులు పొడిగించాలని సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని కోరారు.చాలా మంది పట్టభద్రులు ఉద్యోగాలు, ఉన్నత చదువులు, ఇతర ప్రాంతాల్లో ఉండడం వంటి కారణాల వల్ల గడువులోపు ఓటర్లుగా నమోదు చేసుకోలేకపోయారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేకపోవడం, ఆన్ లైన్ ప్రక్రియలో సాంకేతిక సమస్యలు కూడా నమోదుకు ఆటంకంగా మారాయన్నారు.పట్టభద్రుల ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరికీ నమోదు అవకాశం కల్పించాలని కోరారు. మాన వతా దృక్పథంతో గడువు పొడిగిస్తే వేల మంది పట్టభద్రులకు న్యాయం జరుగుతుందని, ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.ఎన్నికల సంఘం వెంటనే స్పందించి గడువు పొడిగింపుపై ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి

అమరచింత నవంబర్ 1 (ప్రజా దర్బార్)

పనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో దేవేంద్ర మహేశ్వరి గార్ల పెళ్లి రిసెప్షన్ కార్యక్రమం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ రాష్ట్ర నాయకులు మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఇట్టి కార్యక్రమం లో బీజేపీ టౌన్ అధ్యక్షులు శ్రీమతి మంగా లావణ్య ,ఉపాధ్యక్షుడు బీమసేన్ 9 వార్డు కౌన్సిలర్ విష్ణు వర్ధన్,మంత్రి సుదీర్ క్రీన్ వెంకటేష్, బాలు కుమార్ నర్వ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్ బీజేవైఎం నాయకులు



మంగ హరి కృష్ణ సాయి కుమార్ అఖిల్ భారత్ సందీప్ ఉదయ్ గౌడ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

విధి నిర్వహణలో ప్రతిభ సీఐకి అప్రిసియేషన్ రివార్డు

-పెద్ద మారూర్ గ్రామానికి చెందిన చక్కెర వెంకటేశ్వర్లుకు సీపీ మేడమ్ చేతుల మీదుగా పురస్కారం

చిన్నంబావి అక్టోబర్ 1 (ప్రజా దర్బార్)

చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామానికి చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్ చక్కెర వెంకటేశ్వర్లుకు పోలీస్ శాఖలో ప్రశంసా పురస్కారం లభించింది హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆయన అంకితభావం నిజాయితీ నిబద్ధత సమర్థతను గుర్తించిన ఉన్నతాధికారులు పోలీస్ రివార్డ్స్‌లో భాగంగా అప్రిసియేషన్ రివార్డును ప్రకటించారు ఈ పురస్కారాన్ని సీపీ మేడమ్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు

గ్రామానికి గర్వకారణం

పోలీస్ శాఖలో బాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకోవడం పట్ల పెద్ద మారూర్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు గ్రామానికి చెందిన వ్యక్తి



హైదరాబాద్ నగర పోలీస్ శాఖలో గుర్తింపు పొందడం తమకెంతో గర్వకారణమని పేర్కొంటున్నారు ఆయన మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని గ్రామస్థులు స్నేహితులు శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు సీఐ చక్కెర వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపారు

వెల్టూర్ లో దండు నాగేంద్రమ్మ దశదినకర్మ



- హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

పనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 01

(ప్రజాదర్బార్): పెద్దమందడి మండల పరిధిలోని వెల్టూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ దండు అశోక్ మాతృమూర్తి దండు నాగేంద్రమ్మ దశదినకర్మ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత



సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై నాగేంద్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేణు యాదవ్, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, చిత్తూరు కృష్ణారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, నాయకులు జి రఘువర్ధన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో సేవా స్ఫూర్తి

ఆత్మకూర్, నవంబర్ 1,(ప్రజాదర్బార్):

రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మంత్రి జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తూ రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎండి రామతుల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు ఈర్లదిన్నె శ్రీనివాసులు, కౌన్సిలర్ తిరుపతి, ఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు పరమేష్, పుల్లరి గణేష్, దామోదర్, అన్వర్,



రాజు, శాలు, పండ్ల బుచ్చన్న, సాయి రఘు, గడ్డం శ్రీకాంత్,మొహమ్మద్, రవి, కావాలి రాములు, చిన్న, మాధవరెడ్డి, గాలి పంపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి మూగజీవి బలి

-ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గొర్రె మృతి.. కాపరికి రూ.10 వేల నష్టం

ఆత్మకూర్, నవంబర్ 1 (ప్రజాదర్బార్):

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం పై ఆరేపల్లి గ్రామంలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఆత్మకూర్ మండలం ఆరేపల్లి గ్రామంలో విద్యుత్ మినీట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో కురువ నారాయణకు చెందిన పెద్ద గొర్రె మృతి చెందింది. ఈ ఘటనలో గొర్రెల కాపరి సుమారు రూ.10 వేల నష్టాన్ని చవిచూశాడు, గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద తగిన భద్రతా చర్యలు ఉన్నాయా? అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారా? అనే ప్రశ్నలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని, బాధిత గొర్రెల కాపరికి తగిన నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన మూడో వార్డు కౌన్సిలర్



అమరచింత నవంబర్ 1 (ప్రజా దర్బార్)

అమరచింత మున్సిపాలిటీ మూడవ వార్డులో శశిరేఖమ్మ ఇంటి నుంచి ఉప్పరి రాములు ఇంటి వరకు గుంతల మయంగా ఉన్న మట్టి రోడ్డుపై మట్టి పోసి డోజర్ తో మట్టిని చదును చేయిస్తున్న 3వ వార్డ్ కౌన్సిలర్ పి.తిరుమలేష్ యాదవ్ కాలనీవాసులకు ఏ సమస్య వచ్చినా నా దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా ముందుకు వెళుతున్నానని మూడో వార్డు కౌన్సిలర్ యాదవ్ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో కౌన్సిలర్ తో సహా కాలనీవాసులు పాల్గొన్నారు

తర్నికల్ గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ స్వచ్ఛ జలధార

కల్వకుర్తి నవంబర్ 01(ప్రజా దర్బార్)



కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామపంచాయతీ లోని త్రాగు నీటి ట్యాంకులను ఐక్యత ఫౌం డేషన్ సభ్యులు శుభ్రపరిచారు. ప్రజలకు పరిశుభ్రమైన త్రాగునీరు అంది ంచాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో చేపట్టిన స్వచ్ఛ జలధార కార్యక్రమం మూడవ విడతలో భాగంగ ఆదివారం కల్వకుర్తి మండ లంలోని తర్నికల్ గ్రామపంచాయతీ లో త్రాగునీటి నిల్వ ట్యాంకులను పరిశుభ్రపరిచారు.జర్మన్ సాంకేతికతతో కూడిన ప్రత్యేక యంత్రాల సహాయంతో ట్యాంకుల్లో పేరుకుపోయిన మురికి, వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగించారు. కార్యక్రమంలో తర్నికల్ గ్రామ సర్పంచ్ చేన్ రెడ్డి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి, డిప్యూటీ సర్పంచ్ భాస్కర్ యాదవ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యూసుఫ్ బాబ,గణేష్, వార్డు సభ్యులు,యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తి నవంబర్ 1 (ప్రజా దర్బార్)



రఘుపతిపేట మాజీ సర్పంచ్ బాలస్వామి ని ఆదివారం కాం గ్రెస్ నాయకులు పరామ ర్శిం చారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలస్వామి కుమారుడు మరణించాడు కల్వ కుర్తి మాజీ సర్పంచ బృంగి ఆనంద్ కుమార్, రఘు పతి మాజీ సర్పంచ్ సూర్య కుమార్ రెడ్డి, గ్రామకాంగ్రెస్ అధ్య క్షులు నిరంజన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దారెడ్డి బాల్ రెడ్డి బాలస్వామిని పరామర్శించి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ నాయకులు 15 వేల ఆర్థికసహాయాన్ని బాలస్వా మి కుటు ంబ సభ్యులకు అందించారు.

అనారోగ్య బాధితునికి ఆర్థిక సాయం

వెల్దండ నవంబర్ 1(ప్రజా దర్బార్)



జేపీనగర్ తండా గ్రా మానికి చెందిన జానీ అనారోగ్యంతో బా ధపడుతూ కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా రు. విషయం తెలు సుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీని వాస్ రెడ్డి,కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం తో కలిసి ఆసుపత్రికి వెళ్లి జానీని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని ఆకాంక్షిస్తూ 5,000 వేల రూపా యలు ఆర్థిక సహాయాన్ని గోలి శ్రీనివాసరెడ్డి జానకి అందించారు. కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల అధ్య క్షులు పుట్ట రాంరెడ్డి,వార్డు సభ్యులు సునీత ఆనంద్, నరేష్, కిషోర్, గోపాల్ నాయకులు రామకృష్ణ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి తరానికి దిక్సూచి 'స్ఫూర్తి మాణిక్యాలు' పుస్తకం

కొల్లాపూర్ నవంబర్ 01(ప్రజాదర్బార్)



నేటి సమాజంలో మానవీయ, నైతిక విలువలను పెంపొందిస్తూ యువతను సన్మార్గంలో నడిపించేందుకు 'స్ఫూర్తి మాణిక్యాలు' పుస్తకం దిక్సూచిగా నిలుస్తుందని సాహితీవేత్తలు కొనియాడారు. కొల్లాపూర్ నియోజకవర్గం పానగల్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది, కవి, రచయిత సూగూరు కిషన్ రావు రచించిన 'స్ఫూర్తి మాణిక్యాలు' పుస్తకాన్ని ఆదివారం కొల్లాపూర్ పట్టణంలో సాహితీ మిత్రులు ఆవిష్కరి ంచారు. డా. పండ్ర ప్రగడ రామచందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్ సభ్యులు వేదార్థం మధుసూదన శర్మ మాట్లాడుతూ, యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణ, అంకితభావం, దేశభక్తి, దైవభక్తి వంటి విలువలను అలవర్చు కోవడానికి ఈ పుస్తకం ఎంతగానో దోహదపడుతుందని అన్నా రు. ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు అవసరమైన నీతివాక్యాలు, స్ఫూర్తిదాయకమైన సూక్తులతో కూడిన కవితలను రచయిత ఈ పుస్తకంలో అందించారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఈ పుస్త కాన్ని చదవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో తెలుగు భారతి సంస్థ అధ్యక్షులు ఆమని కృష్ణ, న్యాయ వాది భూజల భాస్కర్ రెడ్డి, కవులు, రచయితలు డా. గుడేలి శీను, రాఘవేందర్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదు ప్రతి ఒక్కరి బాధ్యత

-రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ నవంబర్ 1 (ప్రజా దర్బార్)



ప్రతి కార్యకర్త బాధ్యతా యుతంగా పనిచేసి పట్టభద్రుల ఓట్లను నమోదు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని చౌదర్‌పల్లి, లింగారెడ్డి పల్లి గ్రామ పంచాయతీలలో మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బిఆర్ఎస్ నాయకుల తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఓటు నమోదు కార్యక్రమాలలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిమాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రతి ఒక్కరి బాధ్యత అని,అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం బీఆర్ఎస్ ప్రభు త్వం పదేళ్ల పాలనలో విద్యుత్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధించిందని, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిందని గోలి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆరు పథకాల పేరిట ప్రజలను మోసం చేసి అధికార ంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలులో చేయడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. నిరుద్యోగు లకు ఉద్యోగాలు,యువతకు భరోసా, రైతులకు ఇచ్చిన హామీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను పట్టభద్రులు తమ ఓటు ద్వారా ప్రశ్నించి కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగిం చాలని గోలి శ్రీనివాసరెడ్డి పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. పట్టభ ద్రులంతా చైతన్యవంతులై ప్రజా సమస్యలపై పోరాడే నాయకత్వా నికి మద్దతుగా నిలవాలని, ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోలి శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ నాయకు లకు కార్యకర్తలకు సూచించారు.కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి, బిఆర్ఎస్ నాయ కులు అనిల్ కుమారు, నాగులు నాయక్, జంగిలి జ్యోతి నిరంజన్, మొక్తల శేఖర్, వెంకట్ రెడ్డి, బాలక్ష్మయ్య, అంజి నాయక్, సురేందర్ రెడ్డి,నర్సింహా, నాగయ్య, మెండె కొండల్ యాదవ్,బాలయ్య గౌడ్, రాజీవ్, తిరుపతయ్య, ,సునీత ఆనంద్, బాలు, మల్లేష్, గోపాల్,అశోక్, వెంకటయ్య, అంజి, అశోక్, బాబురావు లతో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

హకీం విశ్వప్రసాద్ కు లయన్స్ క్లబ్ మల్టిపుల్ అవార్డు

నాగర్ కర్నూలు జిల్లా బ్యూరో నవంబర్ 1(ప్రజాదర్బార్)



నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ సభ్యుడు హకీం విశ్వప్రసాద్ ను ప్రతిష్టాత్మక మల్టిపుల్ అవార్డు వరించింది. శనివారం రాత్రి హైదరాబాద్ శామీర్ పేట్ లో జరిగిన మల్టిపుల్ అవార్డ్స్ నైట్ లో గత మల్టిపుల్ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్, మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి, ప్రస్తుత మల్టిపుల్ చైర్మన్ అమరనాథ రావు,ప్రస్తుత గవర్నర్ సురేష్ చేతుల మీదుగా హకీం విశ్వప్రసాద్ మల్టిపుల్ అవార్డును అందుకున్నారు.గత సంవత్సరం డిస్ట్రిక్ట్ మెంబర్ షిప్ కోఆర్డినేటర్ గా పనిచేసిన హకీమ్ విశ్వ ప్రసాద్ కొత్తగా లయన్స్ క్లబ్స్ స్థాపన,పాత క్లబ్బులలో నూతన సభ్యులను చేర్పించడంలో చేసిన కృషిని లయన్స్ క్లబ్ గుర్తించి మల్టిపుల్ అవార్డుకు ఎంపిక చేశారు అవార్డును స్వీకరించిన హకీం విశ్వప్రసాద్ మాట్లాడుతూ సమాజ సేవ చేసే లయన్స్ క్లబ్ లో సభ్యుడిగా చేరటం గొప్ప అదృష్టం అన్నారు. 20 సంవత్సరాల క్రితం లయన్స్ క్లబ్ లో సభ్యునిగా చేరిన తాను అనేక సేవా కార్యక్రమాలకు చేయూతని ఇవ్వడం జరిగిందని, అవార్డు రావ డానికి సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ లు రాధాకృష్ణ, చెన్నకిషన్ రెడ్డి,హరినారాయణ్ బట్టడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్స్ చోర్ దేశ్ బచావో అనే నినాదంతో ధర్నా

అచ్చంపేట నవంబర్ 1 (ప్రజా దర్బార్)

ఈరోజు అచ్చంపేట పట్టణంలో హాజీపూర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ కి మద్దతుగా ఓట్స్ చోర్ దేశ్ బచావో అన్న నినాదంతో పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగినది అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు హాజీపూర్ చౌరస్తాలో దేశ్ కు బచావో నినాదంతో జ్ఞానేశ్ కుమార్ ను అరెస్టు చేయాలి అని చెప్పి పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం చారగొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశన్న యాదవ్ మాజీ కౌన్సిలర్ గౌరీశంకర్ అప్ప శివ విష్ణువర్ధన్ రెడ్డి ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ ఉమామహేశ్వర డైరెక్టర్ పవన్ కుమార్ మైలారం మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాసులు కన్యతండ సర్పంచ్ చందర్ నాయక్ లక్ష్మాపూర్ సర్పంచ్ శక్రు



నాయక్ ఉపసర్పంచ్ బొల్లంపల్లి రమేష్ ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు చింతల రాజగోపాల్ బల్మూరు ఎస్సీ సెల్ తగురం రమేష్ లింగాల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్ చారగొండ అధ్యక్షులు గరిటి శివ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని మల్లికార్జున్ మైనారిటీ నాయకులు బోటు ఇమ్రాన్ ప్రధాన కార్యదర్శి గోరేటి శివ సెక్రెటరీ చందన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం ఖాయం

-జిల్లా విద్యాధికారి ఎ. రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 1 (ప్రజా దర్బార్)

విద్యార్థులు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికా బద్ధంగా చదివితే తప్పకుండా విజయం సాధిస్తారని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూరు, తెలకపల్లి మండలాల్లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను డీఈవో రమేష్ కుమార్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలల నిర్వహణ, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన ఏర్పాట్లు, బోధనా తీరును పరిశీలించారు. ఆదివారం మెనూ ప్రకారంవిద్యార్థినులకు అందిస్తున్న ఆహార పదార్థాలు, భోజన నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థినులతో డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఇప్పటినుంచే సబ్జెక్టుపై పట్టు సాధించేలా నిరంతరం సాధన చేయాలన్నారు. తెలకపల్లి మండల పరిధిలోని రాకొండ గ్రామంలో కొనసాగుతున్న కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈఓ



సందర్శించి ప్రభుత్వం తరపున విద్యార్థినులకు అందించే బూట్లను పంపిణీ చేశారు. విద్యార్థినులపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీఈఓ రమేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. డిఇఓ వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

ఆమనగల్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల నమోదు

నవంబర్. 1 ప్రజా దర్బార్

కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ ఆమనగల్ మండల ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క ఓటర్ నమోదు కార్యక్రమంలో పట్టబద్రులు పెద్ద ఎత్తున విచ్చేసి తమ ఓటు నమోదును చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వ కుర్తి ఎమ్మెల్సీ ఇంచార్జ్ రజిని సాయిచంద్ కౌన్సిలర్లు పాపిశెట్టి , రామన్నపుల్లారెడ్డి అనూష శ్రీశైలం, ఏన మల్ల రమేష్, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు శ్రీను నాయ క్, సైదులు గౌడ్, విటాయిపల్లి రమేష్,



జంతుక కిరణ్, గుజ్జరి గోపి, ప్రశాంత్ నాయక్, పంతు నాయక్, సాలెయ్య బండగల చందు అశ్విన్ కొమ్ము కిరణ్ కొప్పు మహేష్ శ్రీకాంత్ సురిగి మల్ల శేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతన పరీక్షా కేంద్రాల తనిఖీ



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 1 (ప్రజా దర్బార్)

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆదివారం నిర్వహించినజాతీయ ప్రతిభా ఉపకార వేతనపరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లు,పరీక్షా విధానాన్ని డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు. పరీక్షలు నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పరీక్షా కేంద్రాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. డిఇఓ వెంట పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, బిజినపల్లి ఎంఈఓ సయ్యద్ మైనుద్దీన్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పారాయణం ముగింపు వేడుకల్లో మర్రి జనార్దన్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి నవంబరు1 (ప్రజా దర్బార్)



తిమ్మాజిపేట మండల పరిధిలోని నేరళ్లపల్లి గ్రామంలో సంపూర్ణ రామాయణ పారాయణం కార్యక్రమం పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రామాయణం మానవ జీవితానికి ఆదర్శప్రాయమైన మహోన్నత ఇతిహాసమని, శ్రీరాముని జీవితం సత్యం,ధర్మం,త్యాగం, న్యాయం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను ప్రతి ఒక్కరికీ బోధిస్తుందని అన్నారు. రామాయణ పారాయణ కార్యక్రమాలను నిర్వహించడం వల్ల ప్రజలలో ఆధ్యాత్మిక భావాలు,భక్తి పెంపొందడంతో ప్రజల మధ్య ఐక్యత, సోదర భావాన్ని బలోపేతం చేస్తాయని మర్రి తెలిపారు. పవిత్ర రామాయణ పారాయణం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించినని ర్వాహకులను, గ్రామ పెద్దలను, భక్తులను జనార్దన్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ యకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

సర్పంచ్ లకు విద్యార్థుల వినతి



నారాయణపేట రూరల్, నవంబర్ 1(ప్రజా దర్బార్)

గ్రామంలో ప్రతి నీటి బొట్టు ను కాపాడుకుంటూ రాబోయే ఎల్ నినోను ఎదుర్కో గలమని నీటిని వృధా చేయ కుండా అవసరం ఎంతైనా ఉందని ఆదివారం మండలంలోని జాజాపూర్, శేర్నపల్లి, సింగారం, రైతుల గ్రామాల్లోని విద్యార్థులు సర్పంచులకు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా పలువురు విద్యా ర్థులు మాట్లాడుతూ ప్రతి నీటి చుక్కను భూమిలో ఇంకే విధంగా చూడాలని నీటిని వృధా చేయరాద న్నారు. అదేవిధంగా గ్రామం లో కుళాయిలు, పైపులు లీకేజీలు ఉన్నాయో గుర్తించి వాటిని మరమ్మత్తులు చే యించాలన్నారు. ప్రతిపత్రం అందించిన వారిలో విద్యా ర్థులు తదితరులు ఉన్నారు.

మహిళ అదృశ్యం.. ఆచూకీ కోసం గాలింపు



ఆత్మకూరు, నవంబర్ 1 (ప్రజాదర్బార్):

వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన యాస్మీన్ బేగం (45) అనే మహిళ అదృశ్యమైనట్లు ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాస్మీన్ బేగం, భర్త దివంగత సయ్యద్ గౌస్, అక్టోబర్ 30వ తేదీ ఉదయం 11.30 గంటల సమయంలో ఆసుపత్రికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లింది. అయితే ఎంతసేపటికీ తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు క్రైమ్ నంబర్ 153/2026 కింద మహిళ అదృశ్యమైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి: యాస్మీన్ బేగం ఎక్కడైనా కనిపించినా లేదా ఆమెకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే ఆత్మకూ రు పోలీస్ స్టేషన్‌కు లేదా ఎస్ఐ వి.జయన్నకు 8712670631 నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

పొదుపు బ్యాంకు ఖాతా నుండి డబ్బులు ఖాళీ చేసిన బ్యాంక్ మేనేజర్

నవంబర్ 1,(ప్రజాదర్బార్ జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన మహిళ పొదుపు సంఘం సభ్యుల బ్యాంకు ఖాతాల నుండి వారికి తెలపకుండానే స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ ఖాతాలో ఉన్న డబ్బులు అన్నింటిని ఖాళీ చేయడంతో పొదుపు సంఘం సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మహిళా సంఘం సభ్యులు తమ ఖాతా నుండి డబ్బులు డ్రా చేసుకుందామని బ్యాంకుకు వెళ్ళగా ఖాతాలో డబ్బులు లేవని సిబ్బంది సమాధానం చెప్పడంతో తీవ్ర మనోవేదనకు గుర య్యారు. ఈ విషయమై ఏపీఎం శ్రీనివాసన్ మహిళా సభ్యులు తమ ఖాతా నుండి డబ్బులు కటయ్యాయని ప్రశ్నించగా మీ సంఘ సభ్యులు ఇద్దరు మండిబకా యలు కట్టాల్సి ఉన్నందున మీ ఖాతాల నుండి డ్రా చేసినట్టు ఉన్నారని ఆయన వివరించారని తెలిపారు. కాగా అప్పు తీసుకున్న వాళ్లను వదిలేసి నిజాయితీగా పొదుపు చేసుకుంటున్నా వారి ఖాతా నుండి డబ్బులు డ్రా చేయడం ఏంటి అని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుకు బకాయి ఉన్న ఇద్దరు సు మారు 6, రుణాలు పొందినట్టు అట్టి డబ్బులు వారు చెల్లించడం లేదని ఏపిఎం తెలిపారు. నిరక్షరాశులయిన ఒక వృద్ధ మహిళ తన పేరుట రెండు లక్షల రూపాయలు రుణం ఎవరో పొందారని తెలవడంతో తీవ్ర ఆవేదనకు గురైంది ఇప్పుడు ఆ డబ్బులు ఎవరు చెల్లించాలని ఆ మహిళ ప్రశ్నిస్తోంది. దోమకొండ లోని శ్రీనివాస గ్రామ సంఘంలోని మార్కండేయ స్వయం సహాయక సంఘం సభ్యులు తమ ఖాతాల నుండి డ్రా చేసిన 69 వేల రూపాయలను వెంటనే తమ ఖాతాలలో జమ చేయాలని లేనియెడల తాము జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. తమకు తెలవకుండా తమ ఖాతాల నుండి డబ్బులు డ్రా చేసే అధికారం ఎవరికి లేదని అలాంటప్పుడు సైబర్ నేరగాళ్లకు ఈ బ్యాంక్ అధికారులకు తేడా ఏమిటని ఆ మహిళలు ఆగ్రహం వెళ్ళగకుతున్నారు. ఏపీఎం శ్రీనివాస్ నువ్వు వివరణ కోరగా వారం రోజుల్లో మీ డబ్బులు మీ ఖాతాల్లో జమ చేస్తామని సందడించారు. సారు చెప్పిన మాట ప్రకారం ఇంకా నాలుగు రోజులు వేచి ఉంటామని ఆ మహిళలు విలేకరులకు తెలిపారు.

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ శ్రేణుల వలసలు



-కేసీఆర్ సంక్షేమ పాలనకు ప్రజల నుంచి మళ్లీ ఆదరణ లభిస్తోంది మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నవంబర్ 1 (ప్రజాదర్బార్)

షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరుతోంది. ఫరూఖ్‌నగర్ మండ లం చించోడ్ గ్రామం, పటేల్ కుంట తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గౌస్ ఖాన్, లచ్చు నాయక్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై. అంజయ్య యాదవ్ సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకు న్నారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ వారికి కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందుకు సాగిందని అన్నారు. రైతులకు, పేదలకు, అన్ని వర్గాల ప్రజ లకు అమలైన సంక్షేమ పథకాలు ప్రజల మనసుల్లో నిలిచి పోయాయని పేర్కొన్నారు. అందుకే ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో నాయకులు, కార్య కర్తలు సమష్టిగా పనిచేసి షాద్‌నగర్ నియోజ కవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలో పేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లచ్చు నాయక్, శ్రీకాంత్, సంతోష్, ప్రవీణ్ కుమార్, నవీన్, గణేష్, రాజేష్, ప్రకాష్, చందర్ నాయక్, ప్రతాప్ నాయక్, సురేష్, కిషన్ నాయక్, నాగ చైతన్య, ధర్మ నాయక్, శంకర్ నాయక్, నర్సింహ నాయక్, లక్ష్మణ్ నాయక్, గౌస్ ఖాన్, నవాబ్, ఖదీర్ భాయ్, సిరాజ్, అలీ, షోయబ్, సాయికుమార్ తదితరులు పార్టీలో చేరారు. అలాగే సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ గీత వీరేశం, మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, మచ్చేందర్, స్థానిక మాజీ సర్పంచ్ దామో దర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.